RNI No. APTEL/2004/12253

# భావవీణ

అంతర్జాతీయ తెలుగు సాహిత్య సాంస్కృతిక & భాషాధ్యయన మాసపత్రిక

# BHAVA VEENA

International Journal of Telugu Literary, Culture & Language Study

Vol : 13 Issue No. 9 Monthly September 2017 ISSN No. : 2456-4702

నవయుగ కవి చక్రవర్తి

## గుర్రం జాషువా



"కులమతాలు గీచుకున్న గీతల జొచ్చి.. పంజరాన గట్టుపడను నేను
నిఖిలలోకమెట్లు నిర్ణయించిన నాకు.. తిరుగులేదు విశ్వనరుడ నేను"

# Contents (విషయ సూచిక)


1. కాళిదాస కవిత - రవీంద్రదర్శనం - ఆచార్య గోగినేని యోగ ప్రభావతీదేవి ............ 4
2. శతకంతో చికిత్స - శ్రీపాద సీతామహాలక్ష్మీ సత్యవతీ పేరమాంబ ............ 7
3. బుద్ధుని బోధనలు - సమాజంపై ప్రభావం - డా॥ పులపర్తి శ్రీనివాసరావు ............ 9
4. కొడవటిగంటి కుటుంబ రావు - డా॥ ఏటూరు జ్యోతి ............ 13
5. నార్లవారి పీఠికలు లేని నాటికలు - దాసరి సుబ్రహ్మణ్యేశ్వరరావు ............ 16
6. డా॥ కె.వి. రమణరావు కథల్లో తాత్వికత - డా॥ టి.జి.ఆర్. ప్రసాద్, డా॥ శింగుపురం నారాయణరావు ............ 19
7. నృసింహ క్షేత్ర సాహిత్యం - డా. ఎన్. ఈశ్వరరెడ్డి ............ 23
8. పూలవిందు - కావ్య రసన - డా. బి. బాలకృష్ణ ............ 30
9. పుట్టపర్తి భావనల్లో పోతన భాగవత కవిత్వం - డా. వీపూరి వేంకటేశ్వర్లు ............ 33
10. పాలమూరు జిల్లా గిరిజన సాహిత్యం - డా. మన్నెమోని కృష్ణయ్య ............ 36
11. తెలంగాణ సాహిత్య రథసారథి దాశరథి - ఎస్.గాయత్రి ............ 40
12. అమరావతీ ప్రశస్తి - డా॥ సర్వా సీతారామ చిదంబర శాస్త్రి ............ 42
13. సౌభాగ్య కవిత్వం - దీనుల జీవన చిత్రణ - ఎం. నాగరాజు, ............ 44
14. గాలిబ్ కవితా వైభవం - డా॥ కె. సుజాత ............ 52
15. ఆధ్యాత్మిక, సామాజిక, మానవీయకోణాలలో - నల్లమోతు సునీత, ఆచార్య చల్లా శ్రీరామచంద్రమూర్తి ............ 54
16. జానపదుల గిరిజన నృత్యాలు - చేబ్రోలు జఖరయ్య ............ 57
17. మహాభారతంలో స్త్రీ పాత్రలు - విశ్లేషణ - డా॥ మెంటే హరనాధబాబు ............ 60
18. సంస్కృత రూపక పరిచయమ్ - డా॥ మల్లుల వెంకట బాలగంగాధరరావు, ............ 66
19. సిద్ధి నవలలో సైదులు పాత్ర విశిష్టత - నల్ల సమ్మయ్య ............ 71
20. అనంతామాత్యుని శైలి - సహజశైలి - శ్రీమతి చిట్టిమళ్ళ జ్యోతి, ............ 74
21. శతక సాహిత్య వైశిష్ట్యం - శ్రీమతి తాండవ శ్రీలక్ష్మి, ............ 76
22. మోదుకూరి జాన్సన్ మాతంగ సమ్రాట్ - మూకిరి సుధ ............ 79
23. ఆచార్య కొలకలూరి ఇనాక్ 'అనంత జీవనం' - మోహన్ బానోత్ ............ 81
24. బహుముఖ ప్రజ్ఞాశాలి డా॥ టి.శ్రీరంగస్వామి - డి. నరసారెడ్డి ............ 84
25. సింగమనేని నారాయణ కథల్లో రైతులు - కె. వెంకట చలపతి, ............ 86
26. బైబుల్‌లోని స్త్రీ మూర్తులు - ఆదర్శ జీవితం - ఆర్. సుజిత ............ 88
27. ప్రాంతం ఏదైనా మారని గిరి'జనపదుల' కథలు - డా. జరుపుల రమేష్, ............ 90


97

BHAVAVEENA
Vol 13, Issue 9, September 2017,
ISSN No. : 2456-4702 • RNI No. APTEL/2004/12253



# ప్రాంతం ఏదైనా మారని గిరి'జనపదుల' కథలు

- డా. జరుపుల రమేష్
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, ఎస్.ఆర్. & బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల, ఖమ్మం.

'టీ తోటల ఆదివాసులు చెప్పిన కతలు' అనే కథల పుస్తకాన్ని సామాన్య రచించారు. 2016 డిసెంబర్‌లో సాహితీ ప్రపంచంలోకి వచ్చిన నూతన కథల పుస్తకం. ఇందులో పదహారు కథలున్నాయి. ఈ కథలన్నీ కూడా ఆదివాసులు నిత్యం తమ జీవితాల్లో చెప్పుకునే జానపద కథలు. బెంగాలీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనుల కథలుగా రచయిత్రి ముందుమాటలో చెప్పుకున్నారు. బెంగాలీ ఆదివాసుల పై మహాశ్వేతదేవి లాంటి ప్రముఖ పరిశోధకురాలు గిరిజన జీవితాల గురించి అనేక కోణాలను కథలను, నవలలను (ఒకతల్లి, రుదాలి మొ.) ఈ సాహితీ ప్రపంచానికి అందించారు.

నిచ్చెనమెట్ల సమాజంలో అనేక ఒడిదుడుకులు ఉన్నాయి. అనేక కులాలు, మతాలు వారు నివసిస్తూ ఈ దేశానికి భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశంగా గుర్తింపునిచ్చారు. 29 రాష్ట్రాలుగా ఉన్న ఈ దేశంలో దాదాపుగా అన్ని రాష్ట్రంలో ఆదివాసులు నివసిస్తున్నారు. ఏ రాష్ట్రంలో ఉన్న రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా ఒక ప్రత్యేకతను కల్గి ఉంటారు. అదే వారి ప్రత్యేకత. ఈ సమాజంలో ఎక్కువ నాగరిక సమాజానికి దూరంగా జీవించే వారంటే గిరిజనులే! అనే సందేహం రాక మానదు. పైగా ఈ కథలు చదివిన వారికి ఆదివాసులు ఇంతటి దీనావస్థలో ఉన్నారో నమ్మలేరు.

భారతదేశాన్ని అనేక వందల సంవత్సరాలు విదేశీయులు పరిపాలించారు. మధ్యయుగ భారతదేశంలో అధికారం కోసం అనేక రాజరిక యుద్ధాలు జరిగాయి. ఆ యుద్ధాలలో ఆదివాసులు కూడా పాల్గొన్నారు. అనుకున్నట్లుగా జరిగి ఉంటే ఈ ఆధునిక కాలంలో దాదాపుగా ఆరు నుండి ఏడు రాష్ట్రాలకు ఆదివాసులే పూర్తి పరిపాలన బాధ్యత వహించేవారు. అలా జరగలేదు. కారణం మధ్యయుగ భారతదేశంలో ఆదివాసులను రాజులకు పొంతన కుదరకపోవడం వల్ల అడవులకు పారిపోవల్సి వచ్చింది. అందువల్ల కలిసికట్టుగా ఉన్న వీరు తూర్పు, పడమర, దక్షిణ, ఉత్తరపు వైపు ఉన్నటువంటి అడవుల్లోకి వెళ్ళిపోయారు. కొన్నేళ్ళు అడవిలోనే జీవితాన్ని గడిపారు. వేషాలు మార్చు కున్నారు, భాషలో మాండలికాలను అనుసంధానిచ్చుకున్నారు. మతాన్ని కూడా కొంతమంది మార్చుకున్నట్లు చరిత్ర తెలుపుతోంది. అంతలో ఈ దేశాన్ని బ్రిటిషు వాళ్ళు పరిపాలించడం మొదలుపెట్టారు. అప్పటికే అడవి నుండి మైదాన ప్రాంతంలోకి రావడానికి ప్రయత్నిస్తున్న ఆదివాసులపై 'బందిపోట్లు' అనే ముద్రవేయడం జరిగింది. నేరస్వభావం కలిగిన తెగలుగా గుర్తించారంటే దేశచరిత్రలో గిరిజనులకు ఎంతటి అన్యాయము జరిగిందో ఆలోచించాల్సిన అవసరం ఉంది. అలాంటి తెగలు వివిధ రాష్ట్రాలలో తమ తమ మనుగడ సాగిస్తున్నాయి.

"చాతుర్వర్ణం అంటరానివారు కాకపోయినప్పటికి దళితులకంటే వీరినే దూరంగా ఉంచుతారు. వీరి ఆచారాలూ అలవాట్లూ చుట్టుపక్కల ఉన్న సమాజం కంటే భిన్నంగా ఉంటాయి. ఒక్కోసారి వేరే భాష కూడ మాట్లాడతారు. ఎవ్వరూ తినని లేక ఎప్పుడో తినడం మానేసిన జంతువులను వేటాడి తింటారని" బాలగోపాల్ ప్రతిపాదించారు. పై కారణాలరీత్యా ఆదివాసులు అడవికే అంకితం అయ్యారు. కొంతమంది ధైర్యం చేసి మైదాన ప్రాంతంలోకి అడుగుపెట్టారంటే దేశానికి స్వాతంత్ర్యం వచ్చాకే.

"గిరిజనుడికి అడవి తన స్వగృహంలాంటిది. అతని పురిటిల్లయినా ఉయ్యాల అయినా అడవే. చెట్లతో బాటు, జంతువులతో బాటు, గిరిజనుడు ఆ అడవి వెచ్చటి ఒడిలో పెరుగుతాడు. ఒకరి హక్కులను ఒకరు భంగపరచుకోకుండ, సామరస్యంగా ఈ ప్రాణులన్నీ అడవిలో జీవిస్తాయి. చేపకు నీరులాంటిదో గిరిజనుడికి అడవి అలాంటిది. ప్రతీ అడవి శబ్దాన్నీ గుర్తించగలడు. ప్రతీ పక్షి పేరు, మొక్క పేరు, జంతువు పేరు, చివరికి కీటకాల పేర్లు కూడా చెప్పగలడు. అతను అడవిని ప్రేమిస్తాడు, ఆ అడవి ప్రేమకు, ఆరాధనకు పాత్రుడవుతాడు. కేవలం షికారు (వేట) కోసం అతనెన్నడూ జంతువులను చంపడు. ఉబుసుపోకకు ఎన్నడూ ఒక్క చెట్టునూ నరకడు. అతను ప్రకృతి బిడ్డ, ప్రేమమయి అయిన తల్లిలాగా ప్రకృతి అతన్ని పోషించి, లాలించి, సంరక్షిస్తుందని" వెన్నెలకంటి రాఘవయ్య అభిప్రాయం.

బతకడం కోసం ఒక ఉపాధి అంటూ లేకుండా, కంటికి కనిపించిన పని, మనసుకు తోచిన పనిని చేసుకుంటూ, అడవుల్లో కొండల్లో తిరుగుతూ, ఎక్కడ పని దొరికితే అక్కడే స్థిరనివాసం ఏర్పాటు చేసుకుట్టూ, కొన్నాళ్ళకు అక్కడి నుండి మరొక ప్రాంతానికి వెళ్తుండేవారు. కాలక్రమంలో ఆదివాసులు స్థిరపడడానికి ప్రయత్నించారు. కొన్ని తెగల వారు అంటే ఇప్పుడున్న పరిశోధన ప్రకారం 661 తెగలు ఉన్నాయి. వాటిలో కొన్ని తెగలు స్థిరనివాసాన్ని ఏర్పాటు చేసుకున్నాయి. మరికొన్ని తెగలు ఇప్పటికీ సంచార జీవితాన్ని జీవిస్తున్నాయి. ప్రపంచీకరణ

BHAVAVEENA
Vol. 13, Issue. 9, September-2017,
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2004/12253


అని దేశం ముందుడుగు వేస్తుంటే వారికి కనీస అవసరాలు, అధునిక జీవితంలో కొంతైనా తెలియకపోవడం ఆశ్చర్యం.

మనువు సిద్ధాంతం ప్రకారం అందరికి కొన్ని వృత్తులను కల్పించాడు. ఫలనా వృత్తి గిరిజనులదని చెప్పలేదు. నేటికి కూడా గిరిజనులు ఈ వృత్తి మాదని చెప్పలేకుండా ఉన్నారు. కొన్ని తెగల వాళ్ళు పోడు వ్యవసాయం చేసుకుంటుంటే, మరికొన్ని తెగల వారు జంతువులను మోపుకుంటున్నారు. మరికొందరు ఉప్పు వ్యాపారం చేస్తున్నారు, ఇలా రకరకాలుగా వారికి అందుబాటులో, మిగిలిన వారు చేయలేని కొన్ని పనులను వీరు ఎంచుకున్నట్టు కనిపిస్తుంది. అలా ఏ పని దొరకని కొన్ని తెగల గిరిజనులు బ్రిటీషు వారి కాలంలో అస్సాం, పశ్చిమబెంగాల్, తదితర ఉత్తర భారతదేశానికి వలసలు వెల్లడం జరిగింది. అలా వెళ్లిన వారే ఈ గిరిజనులు. దేశంలో ఉన్న ఏ గిరిజన తెగ కూడా 'మాది ఈ ప్రాంతం అని చెప్పుకునే ధైర్యాన్ని కలిగి ఉండరు. గత యాభై సంవత్సరాలుగా ఒకే ప్రాంతంలో నివసించడం వల్ల ఈ ప్రాంతం అని చెప్పుకుంటారే తప్ప, వాస్తవానికి అందరు అక్కడి నుండి ఇక్కడికి , ఇక్కడి నుండి అక్కడికి వలస వెళ్ళినవారే. ఈ కథలో ఉన్న ఆదివాసుల జీవితం కూడా అంతే.

'టీ తోటల ఆదివాసులు చెప్పిన కతలు'లో గిరిజన మౌఖిక కథలు ఉన్నాయి. ఈ కథలు పశ్చిమబెంగాల్ ప్రాంతంలో నివసించే ఆదివాసుల కథలే కాదు. భారతదేశంలో ఉన్న గిరిజనులందరు చెప్పుకునే కథలీవి. "కానీ అదేమిటో ఏ దేశపు జానపద కథను తీసినా అన్నీ ఒక్కలానే వుంటాయి. అన్నింటిలో కన్పించే మానవ హృదయవేదననలూ, ఆనంద హేలలు ఇంచుమించు ఒక్కటే. ఈ కథలన్నీ విన్న తరువాత నాకు అనిపించింది ఏమిటంటే మనది మానవ జాతి అంతే. ఈ అంతరాలన్నీ 'వృథా అని" ఈ కథా రచయిత్రి ముందు మాటలో చెప్పుకున్నారు. జానపద బాణిలో సాగిన ఈ కథల పర్యాంతం పరిశీలిస్తే 'రెండు నక్షత్రాలు, భూక ముండు చెప్పిన రామాయణం,భార్య భర్త, ముసలామె-ముసలోడు, ఏడుగురు అన్నదమ్ముల - రాక్షసి, పులి - పంది సావాసం, ఏడుగురు అన్నలు - చెల్లి, ఒక పెళ్ళి కథ, పులి -కోతి- ముసలావిడ, ఏడుగురు రాణుల -మామిడిపండు, ముసలాళ్ళు - మూడు రొట్టెలు, అక్క - తమ్ముడు, మహదేవ్ - పార్వతి, నాయన ముగ్గురు కూతుళ్ళు, కోతి పెళ్ళాడిన రాకుమారి కత, సర్పిణి కథలున్నాయి.

## టీ తోటల ఆదివాసులు చెప్పిన కతలు - విశ్లేషణ :

### రెండు నక్షత్రాలు :

ఈ కథలో అమ్మతనం గురించి ఎంతో గొప్పగా చిత్రించారు రచయిత్రి. అధునిక కాలంలో తల్లిదండ్రులు కొడుకులకు పెళ్ళిళ్లు చేయడానికి అష్టకష్టాలు పడి అమ్మాయిని వెతుకుతున్న తరుణం. ఈ కథలో కోడలు వస్తే తనకు కడుపు నిండా తిండి పెట్టదనే ఆలోచన అమ్మది. నేను పెండ్లి చేసుకుంటే అమ్మకు కడుపునిండా తిండి దొరుకుతుందని కొడుకు ఆలోచన. ఆ తెగలో ఉన్న ఆచార సంప్రదాయాల వల్ల చివరికి కొడుకు మర్రిచెట్టుగా మారిపోవడంతో కథ ముగిస్తుంది.

అధునిక కాలంలో జరుగుతున్న తీరు ఈ కథలో కనిపించందని చెప్పవచ్చు. గిరిజన సమాజంలో అనేక ఏండ్ల నుండి వస్తున్న మూఢనమ్మకం ఇది. కొడుకు పెండ్లి చేస్తే అందరు సంతోషిస్తుంటారు. కానీ, అత్త మాత్రం ఎవరికి చెప్పకుండా తనలో తనే బాధపడిపోతుంటుంది. ఇక నుండి నాకు బాధలు ప్రారంభమయ్యాయని. ఈ విధానం కేవలం గిరిజన సమాజంలోనే కాకుండా పేదరికం ఎక్కడ ఉంటే అక్కడ ఇటువంటి స్థితిగతులు కనిపిస్తుంటాయి. ఆలోచన విధానంలోని మార్పు వల్లే అమ్మ ఆ కోణంలో ఆలోచించింది, కొడుకు విరుద్ధంగా మర్రిచెట్టుగా మారిపోయాడు.

### భూకముండు చెప్పిన 'రామాయణం' :

రామాయణం గురించి అందరికి తెలుసు. ఒక్కొక్కరికి ఒక్కొక్క లాగా తెలుసు. కొన్ని ప్రాంతాలలో సీతను రాముడుకి చెల్లి అవుతుందని, అత్త అవుతుందని ఇలా ఒక్కొక్క దేశంలో ఒక్కొక్క లాగా బంధుత్వాన్ని గురించి వివరించారు. భారత దేశంలో రాముడికి సీత భార్యనే అవుతుంది అనే సిద్ధాంతం బలంగా ఉంది. గిరిజనులు జానపదంగా చెప్పుకునే ఈ కథ 'సీత భూమిలో దొరుకుతుందని, జనకమహారాజు పెంచడం, శివధనస్సు విరగొట్టడం, రాముడు సీతను పెండ్లి చేసుకోవడం, ఆ తర్వాత సీతను అడవుల్లో వదేలియడం, సీతకు పుట్టిన పిల్లలతోనే తండ్రీకొడుకుల మధ్య యుద్ధం జరగడం, సీత భూమిలోకి వెళ్ళిపోవడం' జరుగుతుందని చెప్పుకున్నారు. జానపద కథల్లో విలక్షణత అనేది ఎక్కువగా కనిపిస్తుంది. ఈ కథ చివర్లో "సీతకి బ్రతుకు మీద రోత పుట్టేసింది. అంతే ఆ అడవిలోనే ఒక శివమందిరం వుంటేనూ అక్కడికెళ్ళి తనకోసం భూమిని బద్దలు చేయమని శివుడ్ని కోరింది. శివుడు అట్లాగే చేయగా, సీత భూమిలో లయమైపోయింద"(పుట:24. టీ తోటలు చెప్పిప ఆదివాసి కతలు)ని అన్నారు. రామాయణంలో ఇటువంటి వాటిని చొప్పించి చెప్పడం అనేది మాములుగానే జరుగుతుంది.

### ముసలామె - ముసలోడు :

ఈ కథలో భార్య భర్తలే ప్రధాన పాత్రదారులు. ఈ కథ కూడా చాలా విలక్షణంగా సాగుతుంది. కథలో భర్త ముసలివాడు. భార్య కూడా ముసలావిద. ఊరివాళ్ళ లాగ ముసలివాడు అందరికంటే ముందుగా వ్యవసాయపు పనులకు వెళ్ళేవాడు కాదు. ఒకరోజు చాలా ఆలస్యంగా పొలం పనులకు

BHAVAVEENA
Vol. 13, Issue. 9, September-2017.
ISSN No. : 2456-4702 • RNI No. APTEL/2004/12253



వెలితే దారిలో కుందేలు కనిపిస్తుంది. దాన్ని వలవేసి పట్టుకుని చంపేసి ఇంటికి తీసుకొచ్చాడు. కుందేలు మాంసం కూర ఎలా వండాలో భార్యకు వివరంగా చెప్పి పొలం పనులకు వెళ్ళిపోతాడు. భర్త చెప్పినట్లే భార్య కూర వండుతుంది. కానీ, మసాల పేరుతో, ఉప్పు పేరుతో, కారం పేరుతో అన్ని ముక్కలు తినేస్తుంది. చూస్తే ఒక్క ముక్క కూడా ఉండదు. దాంతో భయపడి తన పిల్లను కోసి కూరగా వండేస్తుంది. ముసలివాడు తినేటప్పుడు పిల్లి ఛీ...తూ.. అంటు ఉంటే గమనించి నిజం తెలుసుకొని ముసలామెను చంపేస్తాడు. కొన్నాళ్ళ తర్వాత ముసలావిడను నదిలో వేయబోతుంటే కాళ్ళు జారి తను కూడా నదిలో కలిసిపోవడంతో కథ ముగిస్తుంది.

**ఏడుగురు అన్నదమ్ములు - రాక్షసి :**

ఈ కథలో ఏడుగురు అన్నదమ్ములు అడవిలో జీవనం కొనసాగిస్తుంటారు. వారున్న అడవిలోనే రాక్షసి కూడా ఉంటుంది. మారువేషంలో వారి దగ్గరకి వచ్చి నేను దారి మార్చిపోయాను, నన్ను మా ఇంటికి పంపించండని అడుగుతుంది. సాయంకాలం వేళ అవ్వడం వల్ల ఏడుగురు అన్నదమ్ములు ఒక నిర్ణయానికి వచ్చి, ఆవిడను వారిలో పెద్దవాడు పెళ్ళి చేసుకోడానికి ఒప్పుకుంటాడు. అలా అయితేనే ఆ రోజు ఆ ఇంట్లో ఉండడానికి అనుకూలంగా ఉంటుందని ఆమెతో చెప్పడంతో ఆమె కూడా ఒప్పుకుంటుంది. కొన్నాళ్ళ తర్వాత ఆమె మా ఇంటికి తీసుకెళ్తానని చెప్పి తన భర్తతో బయలుదేరుతుంది. దారిలో వెళ్ళాక ఆమె రాక్షసిగా మారి, భర్తను తినేస్తుంది. అలాగే మిగిలిన ఆరుగురిని తినేస్తుంది. చివర్లో అందరికంటే చిన్నవాణ్ణి కూడా అలాగే చేద్దామని అనేకునే లోపు తప్పించుకొని గ్రామానికి చేరుకుంటాడు. గ్రామస్తులతో కలసి రాక్షసిని చంపేయడంతో కథ ముగిస్తుంది.

**పులి - పంది సావాసం :**

ఈ కథలో పులి పందిని స్నేహం అనే ముసుగులో ఏ విధంగా చంపెయాలనుకుంటోంది చిత్రించింది. ఒకరోజు పులి పిల్ల బురద గుంటలో చిక్కుకుంటే, మాతృహృదయంతో పంది ఆ పిల్లను కపాడుతుంది. ఆ ప్రేమతో ప్రతిరోజు పులి పిల్ల బురద గుట్ట దగ్గరికి రావడం, పంది తన పిల్లలతో కూడా అక్కడికి చేరడం వల్ల పులికి, పందికి స్నేహం ఏర్పడుతుంది. పులి పిల్ల ద్వారా తల్లితో పందికి స్నేహం కుదిరింది. రోజులు గడిచి పోయింది. పులికి పంది పిల్లలను తినేయాలనే ఆలోచన వచ్చింది. ఎలాగైనా విందుకి పిలిపించి, నిద్రపోయాక చంపేయాలను కుంది. ఆ విషయం పులి పిల్లకి తెలిసింది. నా ద్వారానే పందితో స్నేహం ఏర్పడిందని, నా వల్ల హాని జరగకూడదని ఆ విషయం పులి పిల్ల పందికి తెలియజేసింది. దాంతో ఎంతసేపటికి నిద్రపోకపోవడం వల్ల, పులి షికారికి వెళ్దామని చెప్పి తీసుకెళ్ళింది. ప్రక్కన ఒక పెద్ద గుంట ఉండడంతో పులి ముందుగా పందిని దాటమని చెపుతుంది, కానీ తెలివిగా పంది పులిని దాటమని చెప్పి అసలు విషయం చెప్పి తప్పించుకుంది. జంతువు ఏదైనా మిగిలిన వాటితో స్నేహం చేసిన దానిలో దాగి ఉన్న క్రూరత్వ స్వభావం పోదు. అందుకే పందిని చూడగానే పులి పిల్లలను తినాలనే ఆలోచన వచ్చింది. ఇక్కడ పులి పులి కాదు, పంది పంది కాదు. ఇది సమాజంలో దాగి ఉన్న నిజస్వరూపాలు. మనిషి కూడా అంతే. రోజు అనేక మంది వాళ్ళతో స్నేహం చేస్తుంటాడు. స్నేహం అనే ముసుగును వేసుకుంటాడు. చివరికి వచ్చే సరికి చంపడానికి కూడా వెనకడుగు వేయడు. ఇవాళ గిరిజనులు మాత్రం స్నేహానికి ప్రాణం ఇస్తారు. ఒకసారి నమ్మితే తన ప్రాణం పోయినా పర్వాలేదు, ఇచ్చిన మాటకోసం అంటే పులి పిల్ల లాగా నిలబెట్టుకుంటాడు. వారిది స్వచ్ఛత ప్రేమ, కల్మషం లేని మనుషులు. అటువంటి జీవితాలు తిరిగి రావాలని ఈ కథలు చెపుతున్నాయి.

**ముసలాళ్ళు-మూడు రొట్టెలు :**

ఈ కథలో రెండు పాత్రలు. అనగనగా ఒక ఊరిలో అనే జానపద బాణీలో కథ ప్రారంభమౌతుంది. కథలో ముసలివాడు, ముసలావిడ ఇద్దరే. ఇద్దరికి రొట్టె కోసం గొడవ పడుతుంటారు. నేను పని చేస్తున్నాని కాబట్టి రోజు రెండు రొట్టెలు నేను, ఒక రొట్టె నువ్వు తినాలని అనుకుంటారు. కానీ, ముసలావిడ నేను కూడా ఇంట్లో పని చేస్తున్నానని కాబట్టి రెండు రొట్టెలు నేను, ఒక రొట్టె నువ్వు తినాలని అంటుంది. ముసలివాడు ఒప్పుకోడు. దాంతో ఒక షరత్తు విధించుకుంటారు. ఉదయం ఎవరు ముందుగా లేచి మాట్లాడుతారో వారు ఒకరొట్టె మాత్రమే తినాలనుకుంటారు. ఆ షరతు ప్రకారం తెల్లారుతుంది. అయినా షరత్తు కోసం ఇద్దరు లేవరు. ఊరి వాళ్ళేమో వచ్చి చూస్తే ఇద్దరిని చనిపోయారనుకొని అన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. ముసలివాడు భయపడిపోయి నేను బతికే ఉన్నానని లేచి జరిగిన విషయం చెప్తాడు. ఊరి ప్రజలంతా తిట్టడంతో జీవితంలో మార్పు వస్తుంది. ఉన్నా దాంట్లో తినడం, మిగిలిన దానిని దానం చేయడం జరగడంతో కథ ముగిస్తుంది.

**నాయన - ముగ్గురు కూతుర్లు :**

ఈ కథలో తండ్రి, ఆ తండ్రికి ముగ్గురు కూతుర్ల చిత్రణ ఉంటుంది. ఒక రోజు కూతుర్లను పిలిపించి, "మీరిప్పుడు అనుభవిస్తున్న భోగభాగ్యాలు, వేసుకుంటున్న నగలు నాణ్యాలు, కట్టుకుంటున్న బట్టలు ఎవరి అదృష్టం వలన మీకు లభిందాయి" (పుట:79) అంటాడు. అప్పుడు ముందుగా మొదటి, రెండవ అమ్మాయిలు మా అదృష్టం వల్లే అంటారు. చిన్న కూతురు మాత్రం మీ అదృష్టం వల్లే అంటుంది.

BHAVAVEENA
Vol. 13, Issue. 9, September-2017.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2004/12253


ముగ్గురు ఒకేసారి పెండ్లి చేసి, అందరికి సరిసమానంగా ఆస్తిని, నగలను పంచి అత్తారింటికి పంపేస్తాడు. తిరిగి పుట్టింటికి వచ్చేటప్పుడు పెద్దమ్మాయి, రెండో అమ్మాయి నగలను దొంగలు దోచుకుంటారు. చిన్న అమ్మాయి మాత్రం వాటిని ఒక మూటలో కట్టి నీటిలో పడేస్తుంది. దాన్ని చేప మింగితుంది. ఆ చేపను తండ్రి తెచ్చి చిన్న అమ్మాయికి ఇస్తాడు. అందులో తన నగలు కనిపించడంతో కథ ముగిస్తుంది. కథ చిన్నదే అయినా ఎంతో గొప్ప విషయాన్ని అందించింది.

ఇలా ఈ కథ సంపుటిలో మిగిలిన కథలు సర్పిణి, కోతి పెళ్ళాడిన రాకుమారి కత, మహదేవ్ పార్వతి, అక్క - తమ్ముడు, పులి- కోతి- ముసలావిడ లాంటి కథల ఇతివృత్తాలు పై కథల వలే ఉంటాయి.

**జానపద కథల్లో గిరిజన జీవన వైవిధ్యం :**

జానపదం అంటేనే గిరిజనులు అని అభిప్రాయం చాలా మంది చెప్పారు. రచయిత్రి ముందుమాటలో చెప్పినట్టు ఏ ప్రాంతం జానపద కథలు విన్నా అన్ని ఒకేలాగా ఉన్నాయని. కథలు ఎవరు చెప్పినా, ఏ ప్రాంతంలో విన్నా వాటికి ఉండాల్సిన ప్రాధన్యత వాటికే ఉండనే ఉంది. జానపద బాణీలో సాగిన ఈ కథ సంపుటి వల్ల కొన్ని విషయాలు తెలుసుకునే అవకాశం ఉంది. 1. ప్రకృతితో మమేకం అవ్వడం. 2. జంతువులతో స్నేహం ఏర్పరుచుకోవడం 3. దాంపత్యం జీవితం 4. మానవ సంబంధాలు 5. ఆచార సంప్రదాయాలు

మనిషి నిత్యం ప్రకృతితోనే అవినాభావ సంబంధాన్ని ఏర్పరుచుకుంటాడు. మనిషి జీవితంలో బలమైన అనుభూతి పార్శ్వాలు రెండే. అనందం, దు:ఖం. తక్కిన సంవేదనల ఛాయలన్నీ ఈ బలమైన ధృవాల్ని అంటిపెట్టుకుని సంచలించేవే. ఇది ప్రతి మనిషికీ అనుభవమే. టీ తోటలు చెప్పిన ఆదివాసి కతలలో కూడా పై రెండు పార్శ్వాలే అంతర్గతంగా ఉన్నాయనిపిస్తుంది. ప్రతి మౌఖిక కత వెనుక వారి ఆనందాలు, బాధలే స్థూలంగా కనిపిస్తున్నాయి.

## 1. ప్రకృతితో మమేకం అవడం :

జీవితమే ఒక పోరాటం. ఈ కథల్లో గిరిజనుల జీవన వైవిధ్యం పరిశీలిస్తే ఎక్కువగా ప్రకృతితో మమేకం అవడం కనిపిస్తుంది. మనిషి మనుగడ సాగించడం కోసం ప్రకృతిని నమ్ముకున్నాడు. ప్రకృతిని తల్లిఒడి లాగా భావించాడు. చివరికి ప్రకృతిలోనే కలిసిపోయాడనే సత్యం మనకు తెలియనది కాదు. 'రెండు నక్షత్రాలు' కథలో పెండ్లి కొడుకు తల్లి ఆవేదనను చూసి చివరికి తను నమ్ముకున్న ప్రకృతితోనే "అమ్మ గురించి బాధపడుతున్న ఆ అబ్బాయి మనసు మరింత నొచ్చుకుంది. ఆ బాధతో నడుచుకుంటూ వచ్చి ఒక మైదానంలో నిలబడి పెద్ద మర్రిచెట్టుగా మారిపోయాడు"(పుట:19)

పెండ్లి కొడుకు మర్రిచెట్టుగా మారడం జానపద కథల్లో చెప్పుకునే లోకరీతి లాంటిందని భావించకూడదు. దానిలో అంతరార్థం చాలానే ఉంది. జీవితాన్ని నమ్ముకున్న పెండ్లి కొడుకు, తనను పెంచి పెద్ద చేసిన తల్లి తన పెండ్లి అవుతుందంటే సంతోష పడాల్సిన తల్లి, తినడానికి తిండి మిగలదనే భావన రావడం సహజంగా మనసును ఆలోచింప జేసింది. ఆధునిక సమాజంలో ప్రపంచీకరణలో వెలుతున్న ఈ యుగానికి ఈ కథలు ఎంతవరకు ఉపయోగపడతాయి? ఈ కథలు కథలేనా? అనే సందేహాలు రావడానికి అవకాశం ఉంది. ఏ ప్రాంతంలో వారైనా జానపద కథల్లో ఉండే వైవిధ్యం ఒకేలాగా అనిపించినా, దృష్టికోణం, ఆలోచన సరళి అనే వ్యత్యాసాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఆ నూతన సరళి పాఠకులను ఆకట్టుకొనేటట్టు చేస్తుంది. వాస్తవ జీవితాన్ని ఊహించుకునేలా చేస్తుంది. పై కథల్లో చెప్పు కునేటట్టు అవి సమాజానికి ప్రతీకలుగా భావించాల్సిన అవసరం ఉంది.

## 2. జంతువులతో స్నేహం :

నిత్యం మనదేశంలో నాగరికి, అనాగరిక సంస్కృతులని రెండింటి గురించి చర్చించుకుంటున్నాము. నాగరిక సంస్కృతి అనాగరిక సంస్కృతిని మార్చడానికి ప్రయత్నం చేస్తుంటుందని భావించుకుంటుంటారు. కానీ, మనకు తెలియకుండానే అనాగరిక సంస్కృతే నాగరిక సంస్కృతినే మార్చేటట్టు చేస్తుందని ఈ కథ సంపుటిలో కొన్ని కథల ద్వారా తెలుస్తోంది. జంతువులను చంపడం అనాగరిక సంస్కృతి లక్షణం అని పుస్తకాల్లో, పత్రికల్లో, మీడియాల్లో చదువుకుంటాం. అది వాస్తవమే. కానీ, కాలం మారింది. కాలంతో పాటు మనిషి ఆలోచన కూడా మారింది. ఆ మార్పు వల్లే జంతువులను చంపడం నాగరిక సంస్కృతికి ఒక పెద్ద ప్యాషన్. వాటి కోసం కోట్ల బెట్టింగ్‌లు జరుగుతున్నాయి. చివరికి బెట్టింగ్ వల్ల ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ముందుకు వెళుతున్న ఈ సమాజానికి ఈ కథలు ఏ మార్పును తెస్తాయని ఆలోచిస్తే కొంతవరకు సమాజానికి మేలు చేస్తుందని భావించవచ్చు. ముందుగా చెప్పుకున్నట్లు అడవుల్లో జీవించే వారు జంతువులను చంపుతుంటారని. కానీ ఆలోచన సరళి మారింది. వారు ప్రేమించడం ప్రారంభించారు. వాళ్ళలో చైతన్యం వచ్చింది. ఆ చైతన్యం నాగరిక జీవనం పై సోకింది.

ఈ కాలంలో ఎంతమంది పాఠకులు కథలు చదువుతున్నారు. పైగా జానపద కథలంటే ఏముందే లే! అనగానగా ... అవే కదా, తాతయ్య, అమ్మమ్మ చెప్పిన కథలే కదా! నిత్యం వాట్సప్‌తో, ఫేస్‌బుక్‌లతో గడిపే ఈ ప్రపంచంలో జంతువులతో స్నేహం చేసే వాళ్ళు చాలా తక్కువ మంది. పట్టణంలో ఉండే నాగరిక జీవితాన్ని అనుభవిస్తున్న వాళ్ళు మానసిక ఉల్లాసం కోసం కొంతమంది జంతువులతో స్నేహం చేస్తే, మరికొంతమంది దానిని వ్యాపారంగా భావించి కోట్లు గడిచే వాళ్ళు ఉన్నారు.

గిరిజనులు నిత్యం అడవితోనే జీవితం. అడవే సర్వస్వం. గిరిజనులే కాకుండా అడవుల్లో ఉండే వారు ఎవరైనా

వారందరు కూడా అడవితోనే జీవితంగా ముందుకు సాగుతారు. వారు మాత్రమే ఎందుకు జంతువులను ప్రేమించాలి. జీవన మనుగడ సాగించాలంటే జంతువులను ప్రేమించాలి, వాటి దినచర్య గురించి తెలిసి ఉండాలి. 'ఏడుగురు అన్నలు - చెల్లి' కథల్లో చెల్లి అడవికి వెళ్లి కట్టెల మోపు తేవడానికి కష్టాలు పడుతుంటే పాము సహకరించిన విధానం చాలా అద్భుతంగా అనిపిస్తుంది. నిజజీవితంలో ఇలా జరగపోయినా మానవత్వం అనేది మనుషుల్లో లోపించే స్థాయికి వచ్చిందని అంతరార్థంగా కథ చెపుతుంది. నిజంగా అడవుల్లో ఉండే మనుషులు అందరు కూడా ఏదో ఒకరకంగా ఇటువంటి స్నేహాన్ని ఏర్పరచుకుంటారు. దాని వల్ల మనుగడ సాఫీగా సాగడానికి అవకాశం ఉంటుంది. జానపద కథలని ఆధారంగా తీసుకొని ప్రతీకలుగా ఉన్న పాత్రలను అన్వయించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రూసో అన్నట్లు 'తిరిగి ప్రకృతిలోకి వెళ్ళి పోవాలనిపిస్తోంది' అనే మాటలు ఈ కథలకు వర్తిస్తుంది. ఎందుకంటే ఈ భూగోళీకరణ సమాజానికి ఇటువంటి ఆలోచనలు అవసరం. కొత్తదనం కంటే పాతదనంలోనే వాస్తవ జీవితం దాగి ఉంటుందనే విషయాలు ఈ కథల ద్వారా తెలుస్తోంది.

### 3. దాంపత్య జీవితం :

సృష్టి మనుగడకు దాంపత్య జీవితం అవసరం. ఇప్పుడు దాంపత్యం గురించి మాట్లాడవలసిన అవసరం లేదు. కానీ, జానపద కథలు చెప్పుకునే గిరిజనులు దాంపత్యం జీవితాలు ఎలా ఉంటే బాగుంటుందనే ఆలోచనను ఈ కథల ద్వారా తెలియజేసారు. 'ముసలాళ్ళు - మూడు రొట్టెలు' కథలో నిజమైన దాంపత్య జీవితం కనిపిస్తుంది. భార్య భర్తల మధ్య ఉండే ప్రేమ కొన్ని సందర్భాల్లో తారాస్థాయికి వెళు తుందనడానికి ఈ కథ ఉదాహరణ. మన సమాజంలో అనాదిగా జానపద కథలు చెప్పుకుంటున్నారు. అందులో ఉండే పాత్రలు, దాంపత్య విధానాన్ని అనుసరించడానికి ప్రయత్నం చేస్తుంటారు. "వయసులో ఉన్నప్పుడు బాగా సంపాదించారు కదా! పిల్లాపీచు ఎవరూ లేరు కదా! ఉన్నదానితో కడుపు నిండా తిని సుఖపడండి, వెళ్ళేప్పుడు ఎవరమూ మనతో పాటు ఏమీ తీసికెళ్ళలేం కదా"(పుట: 66) అనేవి ఈ కథలో చివరి మాటలు. ఈ మాటలు చాలా అర్థవంతమైనవి. ప్రతి మనిషి జీవిత చివరి గడియల వరకు పోరాటం సాగిస్తాడు.

ఉదాత్తమైన సమాజంలో 'నేను' 'సమాజం' వేరు అనుకుంటే అనేక సందేహాలు వస్తాయి. సమాజంలో నేను అనుకుంటే ఎటువంటి సమస్యలు రావనే విషయాన్ని పై మాటల ద్వారా అర్థమౌతున్నాయి. కథ రచయిత, నవల రచయిత, జానపద కారుడు మొదలైన వారందరు కూడా సమాజమే అన్నింటికి మూలం అనే విషయాన్ని అంగీకరించారు! ఒకరి కుటుంబం పదిమంది కుటుంబాలకు ఆదర్శం.

భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశంలో దాంపత్యం జీవితం పరిపాటి, సాటిలేనిది. ఈ విషయాలే జానపదం నుండి నేర్చుకున్నాము, అనాది కాలం నుండి నేర్చుకున్నామనే విషయాన్ని ఈ కథలు తెలియ జేస్తున్నాయి. వాటిని తరువాతి తరం వారు అనుసరిస్తుంటారు.

### 4. మానవ సంబంధాలు :

ఈ కథలకు ముందుమాట రాసిన జయధీర్ తిరుమల రావు "అక్క తమ్ముడు, ఏడుగురు అన్నలు -చెల్లి' వంటి కథల్లో భార్యలు దుష్టులు, చెల్లెలు పరమసాధ్వి. అతి మంచిది. కష్టాలు ఎదుర్కొని అన్నల ఆదరాన్ని పొందుతుంది. చెల్లెలు బతుకు బాధ్యత అన్ని సమాజాల్లో అన్నదే. తప్పుచేసిన భార్యల్ని ఏకోశానా వదిలిపెట్టరు. తప్పుచేస్తే శిక్ష పడాల్సిందే" (ముందు మాట. పుట:11) అన్నారు. దాదాపుగా ప్రాచీన కాలం నుండి మనవుడు మానవ సంబంధాలకు ఎక్కువ ప్రాముఖ్యతను ఇచ్చాడు. వాటి కోసం సాటి మనిషిని చంపడానికి వెనకడుగు వేయలేదు. ఈ కథల్లో 'అక్కతమ్ముడు, ఏడుగురు అన్నలు-చెల్లి' కథల్లో కూడా రక్త సంబంధానికే మొగ్గు చూపారు. చెల్లి కోసం భార్యల్ని సైతం బొందపెట్టినట్లు పై కథల్లో వర్ణించారు. ప్రస్తుత తరుణంలో మానవ సంబంధాలు తగ్గిపోయాయి. రక్త సంబంధం, బంధుత్వాలు కనుమరుగైపోతున్నాయి. మనిషి మాయమైపోతున్నాడు, విలువలు అడుగంటుతున్నాయి. ఇటువంటి జానపద కథల వల్ల మనలో నిక్షిప్తమై ఉన్న కొన్ని ఆలోచన సరళి మారడానికి అవకాశం ఉంటుంది.

### 5. ఆచార సంప్రదాయాలు :

భారతదేశం ఆచార సంప్రదాయాలకు నిలయం. అన్ని కులాలు, మతాలు వారు ఈ దేశంలో జీవనం కొనసాగిస్తు న్నారు. ముందు అనుకున్నట్లు 'భిన్నత్వంలో ఏకత్వం' మనదేశ ప్రత్యేకత. ఈ కథలను పరిశీలిస్తే ఆచార సంప్రదాయాలకు ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చినట్లు కనిపిస్తుంది. " ఆదివాసీలలో ప్రతి తెగకి, వారికే ప్రత్యేకమైన ఒక భాష వుంది. సంతాలీల భాష, సంస్కృతి ఆచార వ్యవహారాలకీ, ఖడియా వారి భాష, పండుగలు, మరణాలకి తప్పకుండా వైరుధ్యం ఉండనే ఉంటుంద'' (పుట:15)ని రచయిత్రి ముందుమాటలో చెప్పుకున్నారు.

ఆచార సంప్రదాయాలను చూడగానే వీళ్ళు ఫలనా తెగకు చెందినవారు అనే చెప్పే స్థాయిలో గిరిజన జీవితాలు ఉంటాయి. భారతదేశంలో ఉన్న అన్ని గిరిజన తెగలు వేషధారణ అంతే స్థాయిలో ఉంటాయి. అనాది కాలం నుండి వారిని వేషధారణ వల్ల గుర్తు పట్టారు. కానీ మారిన జీవితంలో వారి జీవితాల నుండి అవి దూరమవుతున్నట్లు కనిపిస్తుంది. ఒక ప్రాంతంలో ఉన్న గిరిజనుల ఆచార సంప్రదాయాలు, మరొక ప్రాంతంలో ఉన్న గిరిజనుల ఆచార సంప్రదాయాలకు కొంత వ్యత్యాసం ఉన్న వాటిని గిరిజనేతరులు తమ చేతులలోకి తీసుకున్నట్లు నేడు భావించవచ్చు.

BHAVAVEENA
Vol. 13, Issue. 9, September-2017.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2004/12253



గిరిజనులు తినే ఆహారం కానీ, ధరించే బట్టలు కానీ మొదలైనవి అన్ని కూడా వారి సొంతం. పూర్వ కాలంలో వారి జీవన విధానం అనాగరికతకు చెందినది అని గ్రామాల్లోకి రానిచ్చేవారు కాదు. వాళ్ళను అంటరాని వాళ్ళుగా చూడక పోయినా ఒక రకంగా చూసిన సందర్భాలు ఉన్నాయని చరిత్ర పరిశోధకులు వింగడించారు. ఆధునిక కాలంలో పరిస్థితులు మారాయి. మనుషులు మారారు. అందరూ కమర్షియల్‌గా ఆలోచించడం మొదలు పెట్టారు. ఈ సమాజంలో సినిమా అనేది ఒకటి వచ్చింది. వినోదం కోసం వచ్చిన సినిమా నేడు ప్రపంచంలో ఎక్కువ వ్యాపారంగా మారింది. గిరిజనుల దగ్గర ఉన్న వారి ఆచార సంప్రదాయాలు అవి సినిమాలోకి వచ్చాయి. రావడం ఎంతైనా ముదావహం. కానీ ఎక్కడైతే ప్రారంభమైయాయో, వారి దగ్గర లేకపోవడం శోచనీయం. వారు కూడా వాటిని త్యజిచండం బాధాకరం. ప్రపంచీకరణ విధానంలో ఆచార సంప్రదాయాలను ఆలోచించచడం మంచిదేనా? ఆలోచించడం మంచిది, వాటినే పట్టుకొని దానిలో ఉండడం అనేది మంచిది కాదు. కానీ వాటిని కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఈ కథలో పెండ్లి జరిగేటప్పుడు, తినేటప్పుడు మొదలైన సందర్భాల్లో కొన్ని పద్ధతులు పాటించారు. అవి తమవే అన్నట్లు చెప్పుకున్నారు. ఈ నూతన సమాజం కూడా అవి జానపదలు చెప్పుకునేవి కాదని, వాటితో మన జీవితాలు మారుతాయి, అవి అవసరమా, అనే ఆలోచన నుండి బయటపడి వీటిని ఈ రకంగా సిద్ధంగా భద్రపరచడం అవసరమనే విషయం ఈ కథల పుస్తకం ద్వారా తెలుస్తోంది.

## జీవన వైవిధ్యం :

జానపద కథల్లో ముందుగా చెప్పాల్సిన విషయం జీవన వైవిధ్యం. ఒక తరం వారు మరొక తరానికి అందించే జీవితం జానపదుల్లో ఉంటుంది. ఆ జీవితాన్ని వైవిధ్యంగా చూడాల్సిన అవసరం ఉంది. వీటిలో కొన్ని అంశాలు పరిశీలిస్తే...1. సంస్కృతి 2. ప్రాంత వాతావరణం 3. కాలం 4. ఆర్థిక పరిస్థితులు 5. సామాజిక పరిస్థితులు 6. వైద్య సంస్కృతి 7. ప్రాదేశిక సంస్కృతి పరిరక్షణ 8. వాస్తవిక జీవితం 9. ఆహార జీవితం 10. సహజ వనరుల వినియోగం 11. వస్తు మార్పిడి 12. భాషను పరిరక్షించుకోవడం 13. భావ ప్రసరణ 14. విచిత్రమైన ఆహార్యం - అలంకరణలు మొదలైన అంశాలతో జానపదులు కొంతవరకు వైవిధ్యమైన జీవితాన్ని కలిగి ఉంటారు.

## జానపదుల కళలను పరిరక్షించుకోవడం :

ప్రస్తుత తరుణంలో కళలను మరిచిపోతున్నారు. ఒక దశాబ్దం నుండి మరొక దశాబ్దం వచ్చేసరికి ఆ కళల పేర్లను సహితం మరిచిపోతున్నారు. ఆధునిక కాలంలో జానపదుల పరిరక్షణకు సరైన చర్యలు తీసుకోవల్సిన అవసరం ఉంది. వీటి పై అనేక కోణాల పై పరిశోధన జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటువంటి కథలు రావడం ప్రస్తుత తరుణంలో ఎంతైనా అవసరం. గిరిజన కళలు, గిరిజన వనరులు మొదలైన వాటిని కూడా పుస్తకరూపంలో భద్రపరచాల్సిన అవసరం ఉంది.

## ముగింపు :

ప్రాంతం ఏదైనా ఆదివాసుల జీవితాలు ఒక్కటే అని భావనను టీ తోటల ఆదివాసులు చెప్పిన కథలు' తెలుపుతున్నాయి. భాష మారడమే తప్ప భావంలో ఎటువంటి మార్పు లేదని విషయాన్ని చాలా సున్నితంగా అర్థం చేసుకోవల్సిన అవసరం ఉంది. మూలాల్లో మార్పు రాకుండా మిగత జీవితాల్లో మార్పు రావడం అసహజం. అందువల్ల వాటి కోసం మారాలి. వాటితో పాటు ప్రధానంగా గిరిజనులు తమ సంస్కృతిని కాపాడు కోవల్సిన అవసరం ఉంది. వాటి కోసం జానపద బాణీలోనైనా, మిగతా పద్ధతుల్లోనైనా పరిరక్షించు కోవడానికి ప్రభుత్వంతో పాటు ఆయా తెగల వారు కృషి చేయాలి. లేనియెడల కొంత కాలం తర్వాత ఎవరో ఒకరు జానపద రూపంగా చెప్పుకుంటుంటే అలా ఉండేదా! అనే భావనను వ్యక్తం చేయాల్సిన సమయం వస్తుంది. ఎంతో కష్టపడి గిరిజన తెగకు చెందకపోయినా, వారి పరిరక్షణ కోసం, వారి జీవితాలు జ్ఞాపకాల పరిరక్షణ కోసం పట్టుబట్టి ఈ పుస్తకం తెచ్చిన రచయిత్రికి అభినందనలు.ఇటువంటి పనులు గిరజనేతరులు కాకుండానే, గిరిజనులు కూడా ప్రయత్నిస్తే, సానుభూతి సాహిత్యంతో పాటు వాస్తవజీవితం కోణాలు బయటపడే అవకాశం ఉంటుంది. మహాశ్వేతా దేవి గారు 'రుదాలి' నవల చదివిన పాఠకుడికి ఈ నవల రాసిన రచయిత్రి గిరిజనేతరులు అని చెప్పగలమా! వారి కోసం తమ జీవితాన్ని త్యాగం చేసింది. వాళ్ళలో ఒకరుగా మెదిలి,లోతుల్లోకి వెళ్ళి సహజ సాహిత్యాన్ని అందించారు. అటువంటి కృషి జరగాలి, జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఉపయుక్త గ్రంథాలు :

1. బాలగోపాల్, కె. ఆదివాసులు వైద్యం సంస్కృతి అణచివేత. పర్‌స్పెక్టివ్స్ ప్రచురణ: హైదరాబాదు, 2015.
2. రాధాకృష్ణ మూర్తి, మిక్కిలినేని. తెలుగువారి జానపద కళారూపాలు. పొట్టి శ్రీరాములు, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్, 1992.
3. రాఘవయ్య, వెన్నెలకంటి. యానాది. విజయవాడ,ఆంధ్రరాష్ట్ర ఆదిమజాతి సేవసంఘము.
4. సామాన్య. టీ తోటల ఆదివాసులు చెప్పిన కథలు. సామాన్యకిరణ్ పబ్లికేషన్స్, హైదరాబాద్, 2015.